GLOBAL TREE
Unfolding Overseas Opportunities
Education | Immigration | Training

the pioneer

HYDERABAD | THURSDAY | MARCH 21, 2404

సాక్షి

Malla Reddy varsity ties up with Global Tree

To launch global education centre

PNS ■ HYDERABAD

Malla Reddy University, in collaboration with Global Tree, an Overseas Education and Immigration Consultant, organised a grand inauguration of the International Education Center at the Malla Reddy Group of Institutions on Wednesday.

Global Tree has signed an MOU with the Mallareddy group of institutions as an exclusive overseas education partner for higher studies and foreign university collaborations etc. This milestone marks a long-term partnership aimed at providing world-class educational opportunities to students and strengthening global connections.

The inauguration ceremony was presided over by the dignitaries, including Mallareddy, MLA, Alexander McLaren, Public Affairs Officer from the US Consulate General office in Hyderabad, Srikar Alapati, MD of Global Tree and Anitha, Head of South Asia Australia Trade Commission. The event also featured a two-day Global Education Fair organised by Global Tree. About 4,000 students participated in the ceremony.

Srikar Alapati, Founding MD of Global Tree, expressed excitement about having operations at the Mallareddy campus. He expressed gratitude for the support received over the past 17 years that has enabled Global Tree to achieve numerous accolades, and stressed the importance of this collaboration in setting newer milestones. He also underscored the comprehensive services provided by Global Education at Malla Reddy University. These include assistance with offer letters, scholarships, and the visa process. Scholarships of up to Rs 60 lakh are available based on students' eligibility.

Ch Malla Reddy, Founding Chairman of Malla Reddy University, commented on the ultimate aim of nurturing talents and supporting students in their study abroad endeavours. He emphasised the need for quality study pathways and global career opportunities.

As part of this vision, a grand opening ceremony, along with the Global Education Fair, is planned from 10:30 am on March 20th and 21st, 2024, at the university premises which is open to all students seeking clarity on study abroad opportunities.

Alexander McLaren, Public Affairs Officer from the US Consulate General office in Hyderabad, expressed appreciation for Malla Reddy University's International Study Centre, highlighting the growing number of Telugu students studying in the United States.

He emphasised the importance of providing proper guidance and support to ensure the safety and success of students traveling abroad.

విదేశీ విద్యపై అవగాహన అవసరం

● మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ● మల్లారెడ్డి యూనివర్సిటీలో ఎడ్యుకేషన్ ఫెయిర్

ఎడ్యుకేషన్ ఫెయిర్ సావనీర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, శ్రీకర్, అలెగ్జాండర్ మెక్‌లారెన్

మేడ్చల్‌రూరల్: విద్యార్థులకు విదేశీ విద్యపై మరింత అవగాహన అవసరమని మాజీ మంత్రి, ఎమెల్యే మల్లారెడ్డి, గ్లోబల్ ట్రీ ఎండీ శ్రీకర్ ఆలపాటి అన్నారు. మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను బుధవారం యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం పబ్లిక్ అఫైర్స్ ఆఫీసర్ అలెగ్జాండర్ మెక్‌లారెన్, సౌత్ ఆసియా ఆస్ట్రేలియా ట్రేడ్ కమిషన్ హెడ్ అనితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ తెలుగు విద్యార్థులు విదేశాల్లో ఎక్కువ మంది ఉన్నారని, ఏ రంగంలో చూసినా మన వారు ఉన్నారని తెలిపారు. విదేశీ విద్యకు వెళ్లే విద్యార్థులు అప్లికేషన్ మొదలు మంచి యూనివర్సిటీ ఎంపిక వరకు అన్నీ సక్రమంగా ఉండాలన్నారు. విదేశాల్లో చదివే విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలవాలని, అందుకు మల్లారెడ్డి యూనివర్సిటీ అన్నివిధాలా సహకారం అందిస్తుందన్నారు. గ్లోబల్ ట్రీ ఎండీ శ్రీకర్ ఆలపాటి మాట్లాడుతూ విదేశాల్లో చదువుకునే విద్యార్థులు ఎక్కడెక్కడికో వెళ్లకుండా అన్ని సేవలు గ్లోబల్ ఎడ్యుకేషన్ నుంచి మల్లారెడ్డి యూనివర్సిటీలో అందించనున్నట్లు తెలిపారు. ఆఫర్ లెటర్, స్కాలర్‌షిప్, వీసా, విద్యార్థి ప్రొఫైల్ చూసి స్కాలర్‌షిప్ సైతం ఇవ్వనున్నట్లు వివరించారు. పబ్లిక్ అఫైర్స్ ఆఫీసర్ అలెగ్జాండర్ మెక్‌లారెన్ మాట్లాడుతూ అమెరికాలో చదువుతున్న తెలుగు విద్యార్థుల సంఖ్య ప్రతిఏటా పెరుగుతుందన్నారు. అనంతరం ఎడ్యుకేషన్ ఫెయిర్ సావనీర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ వీఎస్‌కే రెడ్డి, డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత, గ్లోబల్ ట్రీ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

అమెరికాలో చదువుతున్న వారిలో 40 శాతం తెలుగువారే

యూఎస్ కాన్సులేట్ జనరల్ హైదరాబాద్ కార్యాలయ పీఆర్‌వో అలెగ్జాండర్ మెక్‌లారన్

గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న అలెగ్జాండర్ మెక్‌లారన్, ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

మేడ్చల్ రూరల్, న్యూస్‌టుడే: యూఎస్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల్లో 40శాతం మంది తెలుగు రాష్ట్రాలకు చెందిన వారేనని యూఎస్ కాన్సులేట్ జనరల్ హైదరాబాద్ కార్యాలయ ప్రజా సంబంధాల అధికారి అలెగ్జాండర్ మెక్‌లారన్ అన్నారు. బుధవారం మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో గ్లోబల్‌ట్రీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ అధ్యయన కేంద్రం(ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సెంటర్)తో పాటు రెండు రోజుల గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఇందులో అలెగ్జాండర్ మెక్ లారెన్ మాట్లాడుతూ.. అధ్యయన కేంద్రం ఏర్పాటుతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. విదేశాల్లో విద్యనభ్యసించాలనుకునే వారికి ఈ కేంద్రం మార్గం చూపుతుందన్నారు. విదేశాలకు వెళ్లే విద్యార్థుల భద్రత, విజయావకాశాలు తెలపాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ...ప్రపంచంలో భారతీయులకు ఉన్న తెలివితేటలు మరే దేశం వారికి లేవని, అందులోనూ తెలుగు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ ఎక్కువగా ఉందన్నారు. భారతదేశంలో ఉన్న జనాభాలో 50శాతంమంది యువత 25ఏళ్లలోపు వయస్సు వారేనని గ్లోబల్‌ట్రీ డీఎం శ్రీకర్ ఆలపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వీసీ వీఎస్‌కే రెడ్డి, వ్యవసాయవిభాగం డీన్ రాజారెడ్డి, మహిళాకళాశాల ప్రిన్సిపల్ మాధవీలత పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వార్తలు | www.andhrajyothy.com

విదేశాల్లో ప్రతిభ చాటుతున్న తెలుగు విద్యార్థులు

» యూఎస్ కాన్సులేట్ జనరల్ ఆఫీస్ పబ్లిక్ ఎఫైర్స్ ఆఫీసర్ అలెగ్జాండర్ మెక్‌లారెన్

» మల్లారెడ్డి యూనివర్సిటీలో అంతర్జాతీయ ఎడ్యుకేషన్ సెంటర్ ప్రారంభం

మేడ్చల్ టౌన్, మార్చి 20 : విదేశాల్లో చదువుతున్న తెలుగు విద్యార్థులు విద్యారంగంలో ప్రతిభ చాటుతున్నారని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం పబ్లిక్ ఎఫైర్స్ ఆఫీసర్ అలెగ్జాండర్ మెక్‌లారెన్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో బుధవారం గ్లోబల్‌ట్రీ భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మెక్‌లారెన్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత చదువులు చదివేవారికి దిశానిర్దేశం చేసేందుకు ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ సెంటర్‌ను సద్వినియోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ నేడు చాలామంది తెలుగు విద్యార్థులు ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్తున్నారని, వారికి విదేశీ చదువుల పట్ల పూర్తి అవగాహన కల్పించటానికి తమ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. ప్రపంచానికి ఉత్తమ ఇంజినీర్లను, డాక్టర్లను అందిస్తున్న మనత భారతదేశానికి దక్కుతుందన్నారు. తమ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదివి స్థిరపడ్డారని అన్నారు. విదేశాలకు వెళ్లదలచిన వారు అక్కడి యూనివర్సిటీల్లో దరఖాస్తు చేసుకోవటం, వీసా తదితర అంశాల పట్ల పూర్తి అవగాహన కల్పించటంతో పాటు అన్ని పనులు తమ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ సెంటర్ ద్వారా తెలుసుకునే వీలు కల్పిస్తున్నామని తెలిపారు.

ఇంటర్‌నేషనల్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న అలెగ్జాండర్ మెక్‌లారెన్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

కార్యక్రమంలో గ్లోబల్‌ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకార్ ఆలపాటి, సౌత్ ఏషియా, ఆస్ట్రేలియా ట్రేడ్ కమిషన్ హెడ్ అనిత, తదితరులు పాల్గొన్నారు.